బాలికపై.. సామూహిక అత్యాచారం

★ కిరాణా దుకాణానికి వెళితే.. కిడ్నాప్ చేసి దురాగతం

అమీన్‌పూర్, జనవరి 23: ఇంటినుండి బయటకు వెళ్లిన ఒక బాలికపై గుర్తు తెలియని ముగ్గురు యువకులు అత్యాచారం చేసిన సంఘటన గురువారం సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పాతపట్నం మండలం బొడ్డు మర్రి గోపాలపురం గ్రామానికి చెందిన రాజాబాబు బతుకుదెరువు నిమిత్తం గత రెండు సంవత్సరాల క్రితం అమీన్‌పూర్ మండలానికి వలస వచ్చాడు. స్థానికంగా వాచ్‌మెన్‌గా విధులు నిర్వహిస్తూ జీవనం వెళ్లదీస్తున్నాడు. కాగా ఆతని కూతురు (16) 9వ తరగతి చదువుతోంది. గురువారం ఉదయం ఇంటినుండి కిరాణా షాపునకు వెళ్లిన బాలికను గుర్తు తెలియని ముగ్గురు యువకులు బలవంతంగా కారులో ఎక్కించుకొని నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి అత్యాచారానికి పాల్పడ్డారు. జరిగిన సంఘటనపై బాధితురాలే స్వయంగా 100కు డయల్ చేసి పోలీసులకు సమాచారం ఇచ్చింది. పటాన్‌చెరు డీఎస్పీ రాజేశ్వర్‌రావు ఆదేశాల మేరకు సీఐ ప్రభాకర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. వైద్య పరీక్షల నిమిత్తం బాధితురాలిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జరిగిన సంఘటనపై పూర్తి వివరాలు సేకరించేందుకు సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో..

ముగ్గురు యువకులు మృతి

మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యేలు

మృతి చెందిన కిరణ్, విజయ్‌కుమార్, సునీల్, ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

గద్వాల, జనవరి 23: జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం దయ్యాలచాగ సమీపంలో గురువారం తెల్లవారుజామున 3గంటల ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు అక్కడిక్కడే మృతి చెందగా ఒకరికి తీవ్రగాయాలయ్యాయి. గద్వాల పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గద్వాలకు చెందిన ఓ మిత్రుని కుటుంబ సభ్యుల ఎన్నికల కోసం ఇక్కడికి వచ్చిన నలుగురు స్నేహితులు హైదరాబాద్‌కు వెళ్తుండగా దయ్యాలచాగ వద్ద 7వరకు లోడ్‌తో వెళ్తున్న ట్రాక్టరును డీ కొట్టారు. టీఎస్06తఎసీ 6161 నంబర్ గల స్విఫ్ట్‌కారులో ప్రయాణిస్తున్న జమ్మిచేడుకు చెందిన కిరణ్ (25), అలంపూర్ మండల పరిధిలోని లింగనవాయి గ్రామానికి చెందిన విజయ్‌కుమార్ (26), బైరాపురం గ్రామానికి చెందిన సునీల్ (30) అక్కడికక్కడే మృతి చెందగా, డ్రైవింగ్ చేస్తున్న పవన్ తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషయాన్ని తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. పంచనామా నిర్వహించి మృతదేహాలను ఏరియా ఆసుపత్రికి తరలించారు. తీవ్రగాయాలపాలైన పవన్ కర్నూల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

విషయాన్ని తెలుసుకున్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం గద్వాల ఏరియా ఆసుపత్రికి చేరుకొని మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఏసీబీ వలలో రెవెన్యూ సర్వేయర్

ఏడు వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్న అధికారులు

లంచం తీసుకుని పట్టుబడ్డ సర్వేయర్ మొబిన్

జమ్మికుంట/ ఇల్లందకుంట 23: రైతు నుండి ఎడువేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఇల్లందకుంట సర్వేయర్ మొబిన్‌ను కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ భద్రయ్య ఆధ్వర్యంలో వలపన్ని గురువారం సాయంత్రం జమ్మికుంట బస్టాండ్ సమీపంలో పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ భద్రయ్య తెలిపిన వివరాల ప్రకారం.. ఇల్లందకుంట మండలంలోని రాచపల్లి గ్రామానికి చెందిన ఎగిర్ల రాజు అనే రైతు, వ్యవసాయ భూమిని హద్దులు నిర్ణయించి, కొలతలు పెట్టేందుకు ఎసీ పెట్టుకున్నారు. సర్వే చేయడం కోసం ప్రభుత్వ రుసుం చెల్లించిన అనంతరం సర్వేయర్ మొబిన్ అడనంగా పది వేల రూపాయలు డిమాండ్ చేశారు. ఎన్నిసార్లు తిరిగినా పట్టించుకోక పోవడంతో బాధిత రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో అధికారులు వలపన్నారు. గురువారం జమ్మికుంట బస్టాండ్ సమీపంలో రైతు ఎగిర్ల రాజు వద్ద నుండి ఏడు వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా సర్వేయర్ మొబిన్‌ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. అనంతరం జమ్మికుంటలో సర్వేయర్ మొబిన్ నివాసం ఉంటున్న ఇంట్లో సోదాలు నిర్వహించారు. మొబిన్‌ను అరుపుతలోకి తీసుకొని, కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించనున్నట్లు ఏసీబీ డీఎస్పీ భద్రయ్య తెలిపారు. ఈ దాడుల్లో సీఐ వేణుగోపాల్, రాము, సిబ్బంది పాల్గొన్నారు.

స్వప్రయోజనాల కోసం మా ఓటు హక్కు హరించారు

కలెక్టరేట్ ముందు ఏకగ్రీవ వార్డు ఓటర్ల ధర్నా ★ ప్రలోభాలకు లొంగి, అభ్యర్థులు అమ్ముడుపోయారని ధ్వజం

ఇష్టంలేని అభ్యర్థిపై నోటా ఉపయోగించలేకపోయామని ఆందోళన ★ 4 ఏకగ్రీవ వార్డుల్లో మళ్లీ ఎన్నికలు జరపాలని డిమాండ్

సిరిసిల్ల, జనవరి 23: సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డులో అధికార పార్టీ అభ్యర్థులు ప్రజల ఓటు హక్కును హరించారంటూ భగ్గుమంటున్నారు. తమ మేరకు గురువారం ఏకంగా స్థానిక అయిదవ వార్డు ప్రజలు సిరిసిల్ల కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన తమ నిరసన వెల్లడించారు. సిరిసిల్ల పట్టణంలో గ్రామాలు విలీనం చేయడంతో మొత్తం 39 వార్డులతో మున్సిపాలిటీ పరిధిని విస్తరించారు. అయితే జాజూగా జరిగిన ఎన్నికల్లో అధికార పార్టీకి చెందిన అభ్యర్థులు నాలుగు వార్డుల్లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో ఈ ప్రాంతాల ప్రజలు ముఖ్యంగా ఓటర్లు తమలో 15వ అభ్యర్థుల ఉపసంహరణల అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైనప్పటి నుండి వార్డులో భగ్గుమంటున్నారు. ఏకగ్రీవాల ప్రయోగంపై సర్వత్రా ప్రజల్లో, రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీసింది. అధికార టీఆర్ఎస్ పార్టీకి చెందిన అభ్యర్థులు దార్లం అరుణ (15వ వార్డు), అన్నారం శ్రీనివాస్ (19వ వార్డు), దాట్ల కీర్తన సందీప్ (34వ వార్డు), కల్వాల రాజు(36) ఏకగ్రీవంగా ఎన్నికైనవి విషయం తెలిసిందే. పోటీలో ఉన్న అభ్యర్థులను ప్రలోభాలకు గురి చేసి, డబ్బు ఎర చూపి నామినేషన్లు ఉపసంహరింపచేశారని, అలాగే బరిలో పోటీ చేయడానికి దిగిన అభ్యర్థులు కూడా డబ్బులకు లొంగి అమ్ముడుపోయి పోటీ నుండి తప్పుకుని నామినేషన్లు ఉపసంహరించుకున్నారని ఆన్నారు. దీని ఫలితంగా ఈ వార్డులు ఏకగ్రీవం చేసుకుని ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాలరాశారని, ప్రజల ఓటు హక్కును హరించారని ఆరోపిస్తున్నారు. తమ ఓటు ఉన్నా తమను చచ్చిన వారి కింద జమ చేశారని పేర్కొంటూ భగ్గుమంటున్నారు. టీఆర్ఎస్ పార్టీకి ఎదురు లేదని చెబుతున్న అధికార పార్టీ బరిలో అభ్యర్థులను నిలిపి నిలిపించుకోవాలే తప్ప ఇలా ఇతర మార్గాలలో వెళ్ళి ప్రజల ప్రజాస్వామ్య హక్కులకు తూట్లు పొడవడం సరికాదన్నారు. ఎన్నికల సంఘం నచ్చని అభ్యర్థులను నిలిపి నిలిపించుకోవాలే తప్ప ఇలా ఇతర మార్గాలలో వెళ్ళి ప్రజల ప్రజాస్వామ్య హక్కులకు తూట్లు పొడవడం సరికాదన్నారు. ఎన్నికల సంఘం నచ్చని అభ్యర్థులను తిరస్కరిస్తూ ఎవరికీ ఓటు ఇవ్వకుండా 'నోటా' విధానం ప్రవేశ పెట్టిందన్నారు. అయితే ఏక గ్రీవంగా ఎన్నికైన అభ్యర్థి అంటే ఓటర్లకు ఇష్టం లేనప్పుడు నోటా ఉపయోగించే వీలు లేకుండా ఎన్నికల సంఘం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అయితే చట్టపరంగా ఏకగ్రీవం అయిన వారిని తొలగించే అవకాశం లేకున్నప్పటికీ నోటాను ఉపయోగించుకునే అవకాశం కూడా ఎన్నికల సంఘం ఇచ్చినందున లాజికల్‌గా వీరి ఎన్నికను తిరస్కరించాలని కోరుతున్నారు. కక్కుడ తిరిగి ఎన్నికలు నిర్వహించి, నోటాకు గుర్తింపు తేవాలన్నారు. డబ్బుకు అమ్ముడు పోయి ఏకగ్రీవం చేసుకున్న వారిని కూడా తిరిగి ఎన్నికల్లో పోటీ చేయకుండా ఎన్నికల సంఘం బహిష్కరించాలన్నారు. ఇలా చర్యలు ఉంటేనే భవిష్యత్‌లో ప్రజాస్వామ్య స్ఫూర్తికి విలువ ఉంటుందని ఆన్నారు. కాగా మున్సిపల్ ఎన్నికల్లో ఇతర వార్డులో డబ్బు, మద్యం పంపిణీ, ఇతర ప్రలోభాలకు గురి చేస్తూ ఓటర్లను గాలం వేస్తున్న నేపథ్యంలో సిరిసిల్లలో ఏకగ్రీవం అయిన నాలుగు వార్డులో ఇందుకు భిన్నంగా పరిస్థితిని చూస్తూ ప్రజల తీర్పు నిరసన వ్యక్తం చేస్తున్నారు.

కొన్ని వార్డులో అయితే ఏకంగా ఎన్నికైన అభ్యర్థి ఇంటికి వెళ్ళి తమ ఓటు హక్కును హరించారని, తాము బతికి ఉన్నా చచ్చిన వారిని చేశారని ఓటర్లు ఆందోళనకు దిగిన సంఘటనలు 'మున్సిపల్ ఎన్నికలు-2020' చరిత్రలో నిలిచిపోయాయి. నిన్నటి వరకు వార్డులకే పరిమితమైన ప్రజల నిరసనలు నేడు కలెక్టరేట్ ముందు ధర్నా వరకు తీసుకువెళ్ళి అధికార పార్టీ శ్రేణుల తీరును ప్రశ్నిస్తున్నది. అయితే ఊహించని అనుభవంతో, ప్రజల తిరుగుబాటు చర్య లతో పార్టీ శ్రేణులు పునరాలోచనలో పడి ఇలా ఏకగ్రీవ ప్రయోగాలు చేయక పోయి ఉంటే బాగుండేది అంటూ కొందరు వ్యాఖ్యానిస్తున్నారు.

మహబూబ్‌నగర్ 41వ వార్డులో రీపోలింగ్

నేటి ఉదయం 7గంటల నుండి 5 గంటల వరకూ.. ★ రెండు దొంగ ఓట్లను గుర్తించిన అధికారులు

★ ఎన్నికల సిబ్బంది సస్పెన్షన్‌కు కలెక్టర్ ఛాలెంజ్

ఆంధ్రభూమి బ్యూరో

మహబూబ్‌నగర్, జనవరి 23: మహబూబ్‌నగర్ పట్టణంలోని షాషాబ్ గుట్ట ప్రాంతంలో గల 41వ వార్డు పరిధిలో గల 198వ పోలింగ్ కేంద్రంలో రిపోలింగ్‌కు అధికారులు సర్వం సిద్ధం చేశారు. బుధవారం జరిగిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్ సందర్భంగా 41వ వార్డు పరిధిలోని 198వ పోలింగ్ బూత్‌లో రెండు దొంగ ఓట్లు పోల్ అయ్యాయనే కారణంతో అధికారులు రీపోలింగ్‌కు సిద్ధమయ్యారు. 198వ పోలింగ్‌బూత్‌లో ఎన్నికల అధికారులుగా పనిచేసిన వారు సరైన విధంగా నిర్వహించకపోవడంతో రెండు దొంగ ఓట్లు పోల్ కావడంతో వాటిపై వచ్చిన ఫిర్యాదుల మేరకు మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి రోనాల్డ్‌రోస్ రీపోలింగ్‌కు నిర్ణయం తీసుకున్నారు. దొంగ ఓట్లను గుర్తించని పోలింగ్ సిబ్బందిపై సైతం వేటు వేశారు. 41వ వార్డు పరిధిలోని 198 పోలింగ్ బూత్‌లో ఎన్నికల అధికారిగా వ్యవహరించిన అధికారులపై సస్పెన్షన్ వేటు వేశారు. దాదాపు ఐదుగురు సిబ్బందిపై వేటు వేసినట్లు కలెక్టర్ రోనాల్డ్‌రోస్ వెల్లడించారు. అయితే ఈ వార్డులో శుక్రవారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నారు. 718 ఓట్లు గల 198వ పోలింగ్ బూత్‌లో ఓటర్లకు ప్రత్యేకంగా అధికారులు పోలింగ్ స్లిప్‌లను గురువారం ఇంటింటికీ తిరిగి అందజేశారు. మహబూబ్‌నగర్ పట్టణంలో 41వ వార్డులో జరగనున్న రీపోలింగ్‌పై అందరి దృష్టి మళ్లింది. ఆ వార్డులో పోటీ చేస్తున్న కాంగ్రెస్, ఎంఐఎం, టీఆర్ఎస్, స్వతంత్ర అభ్యర్థుల గెలుపు ఓటములకు రీపోలింగ్ ద్వారా నిర్వహించనున్న ఓటింగ్‌లో ఓటర్ల తీర్పు కీలకంగా మారనుంది.

కామారెడ్డిలోని 101 పోలింగ్ బూత్‌లో రీపోలింగ్

కామారెడ్డి: కామారెడ్డి జిల్లా కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 41వ వార్డులోని 101 పోలింగ్ బూత్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల రైలర్‌స్టేషన్ నందు శుక్రవారం రీపోలింగ్ జరుగుతుందని 41వ వార్డు రిటర్నింగ్ అధికారి జి.ఆర్ ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఉదయం గంగంటల నుండి సాయంత్రం 5గంటల వరకు రీ పోలింగ్ జరుగుతుందని పేర్కొన్నారు.

101 పోలింగ్ స్టేషన్ పరిధిలోని ఓటర్లు అందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

కెఎసికె మహానది పవర్ కంపెనీ లిమిటెడ్
(కార్పొరేట్ ఏవిలా పవర్పెర్చ ప్రతీక్షు (కోడ్)
అనుక్తి వ్యక్తీకరణను దాఖలు చేయుటకు కొరకు టైమ్‌లైన్ పొడిగింపు

దినాలా మరియు ఎగసిత ఏధానం 2016లోని 25(2)(హెచ్) ప్రకారం కెఎసికె మహానది పవర్ కంపెనీ లిమిటెడ్ (కెఎసికెఎంపిసిఎల్)తో సంబంధించిన రిజర్వూనిచ్చు దరఖాస్తుదారులు తమ ప్రణాళికలను దాఖలు చేయుటకుకి "అనక్తి వ్యక్తీకరణ" (ఆఓఎల్)లను, "ద ఏకనామిక్ టైమ్స్" మరియు ఇతర స్థానిక వార్తాపత్రికల్లో 8 జనవరి 2020న ప్రచురించిన సభాధాలను ఆనుసరించి ఆహ్వాన ప్రకటన.

భవిష్యత్ రిజర్వూనిచ్చే దరఖాస్తుదారులు కెఎసికెఎంపిసిఎల్‌కు సంబంధించిన ఆఓఎలను దరఖాస్తు చేయుటకుకి చివరి తేదీని 23 ఫిబ్రవరి, 2020 భారత కాలమాన ప్రామాణ సా.గం.6.00 లకు పొడిగించడమైనది.

అధునీకరించిన ఫారం జ మరియు ఆఓఎల ప్రతిని రాక్యుమెంట్ ఫారంలను కంపెనీ వెబ్సైట్ [http://ksk.co.in/kmpcl]లో అపలేదీ చేయడం జరిగింది. అదేవిధంగా ఆపలేదీ చేసిన ఫారం-జని బదిలిక వెబ్సైట్‌లో [https://ibbi.gov.in/resolution-plans]లో ప్రచురించడం జరుగుతుంది.

తదుపరి సమాచారం లేదా ఇతరత్రా నిర్ధారణల కోసం క్రింది వెబ్సైట్‌లో సంప్రదించవలెను.

ip.mk.ksk@in.pwc.com (సం.) కార్పొరేట్ రిజర్వూషన్ ప్రొఫెషనల్ యొక్క
కెఎసికె మహానది పవర్ కంపెనీ లిమిటెడ్,
Reg. No. IBBI/IPA-001/IP-P00033/2016-2017/10086
తేదీ: 24.01.2020 బి-2ఎ, మ్సిన్ బ్లిడ్ సి.జి.హెచ్.ఎస్., న్యూఢిల్లీ
స్థలం: హైదరాబాద్ సెక్టార్ 12, న్యూఢిల్లీ-110078

నేడు సిద్దిపేటలో రాష్ట్ర పట్టు రైతుల సమ్మేళనం

హాజరుకానున్న 3వేల మంది రైతులు.. మంత్రులు హరీష్‌రావు, నిరంజన్ రెడ్డి

ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్

సిద్దిపేట, జనవరి 23: రాష్ట్రంలో పట్టుసాగు చేస్తున్న రైతులతో తనెల 24న శుక్రవారం సిద్దిపేట మార్కెట్ యార్డులో పట్టు రైతుల సమ్మేళనం నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ వెంకట్రామ్‌రెడ్డి వెల్లడించారు. రైతు సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు, వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి, ప్రముఖ శాస్త్రవేత్తలు హాజరవుతున్నట్టు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం సిద్దిపేట మార్కెట్ యార్డును సందర్శించి రైతు సమ్మేళనం ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లా ఉద్యానవన సంచాలకులు, పట్టుపరిశ్రమ అధికారి రావులక్ష్మితో కలసి ఏర్పాట్లు సమీక్షించి ఆదేశాలు, సూచనలు ఇచ్చారు. అనంతరమైన జాగ్రత్తలు తీసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. సిద్దిపేటలో జరిగే పట్టుపరిశుభ్రత సమ్మేళనానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల నుండి సుమారు 3 వేల మంది పట్టు సాగు చేసే రైతులు హాజరవుతారని అందనా వేసినట్లు ఉద్యానవన శాఖ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. జిల్లాల వారీగా ఏర్పాటు చేయాల్సిన స్టాల్స్, భోజన సదుపాయాలు, సమ్మేళనానికి హాజరయ్యే రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. కాగా, సిద్దిపేట మార్కెట్ యార్డులో కంది పంట విక్రయాల కోసం వచ్చిన రైతులతో జిల్లా కలెక్టర్ వెంకట్రామ్ రెడ్డి కొద్దిసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ పద్మావతి, ఆర్డీఓ ఆనంతరెడ్డి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రావులక్ష్మి, సిద్దిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల సాయిరాం, మార్కెట్ కమిటీ సభ్యులు, ఉద్యానవన శాఖ అధికారులు, తహశీల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

SECUNDERABAD CANTONMENT BOARD
Sardar Patel Road, Court Compound, Secunderabad-500 003

PUBLIC NOTICE

This is for the information of the general public that the following transferees have applied for transfer of property as mentioned against their names. Their requests have been processed and the names of the transferees are to be recorded in the tax register as maintained by this office.

Sl. No.	Name of the existing owner as per the records	Name of the Transferee	Locality
1	Smt Manjula Ponnala	Shri V Sudhakar	17 & 18/SF/1 Suman CHS
2	Shri Y Shanthi Pavan	Shri Chukka Sayulu	P.No. 25, FNo 203, Boosareddyguda
3	Shri Rathnaker	Shri Akula Kotesh	P.No. 4/SF Sheshachala Colony
4	Shri Joseph Francis	Shri Roma William	3-16-695 Trimulgherry Village
5	Shri Venkat Rajender	Smt V Rajani	F.No. G-2/GF Srinivasa Tower
6	Shri Justin Varghese	Smt Prema Florence	19/F.No. 2/FF Saraswathi Nagar
7	Shri Somula Jairam	Shri Somula Ravi Kumar	2-3-28/A Tawaipura
8	Shri Ganesh	Shri Elligaram Nagaraj	41, Icrisat Colony
9	Shri Naveen Kumar	Smt G V S Padmavathi	H.No. 6-60-095 Kasturi CHS
10	Shri Rama Ashok	Smt Rama Madavi	P.No. 133 Sanjeeviah Nagar
11	Shri P Narsing Rao	Smt G Saritha	P.No. 2 Pent House Hanumanji CHS Picket
12	Shri Pradeep Agarwal	Smt Monu Varma	F.No. 26 & 27 F.No. 101 Rahul Residency, Old Bowenpally
13	Shri S Sadhana & PV Surya Kumari	S Sadhana	P.No. 63 Surya Enclave, Trimulgherry
14	Shri T Devender	Smt K Vasantha	P.No. 51 Amarjyothi Colony Bhavana Enclave, New Bowenpally
15	Shri S Venkatesh	Smt Smitha Rathod	207 FF Gruhalaxmi Colony, Kakaguda
16	Shri Mukund Manilal Shah	Shri Sambhav Jain	Sy. No. 157/8/FF AP Text Book Chs
17	Shri N Venkateshwarlu	Shri Manas Ranjan Pal	B-1 FF R K Residency
18	Smt Noorunnisa Begum	Shri M A Rahman	P.No. 47, Sree Mallani CHS Thokatta Village, Bowenpally

Any person having any objection on the above transfer/mutation in the name of the transferee in tax records of this office are required to inform this office in writing within 30 (thirty days) of publication of this notice. If no objection is received within 30 days this office will take necessary decision to enter the name of transferee in the tax register of this office.

Place : Secunderabad, Date : 23-01-2020
Lr.No.SCB/TB/160
Office of the Cantonment Board, Court House compound, S.P.Road, Secunderabad - 500003

Sd/-
Deputy Chief Executive Officer,
Secunderabad Cantonment Board

ఆంధ్రాబ్యాంక్
(భారత ప్రభుత్వరంగ సంస్థ)
చంద్రమౌళినగర్ బ్రాంచ్, 4-5-55 బిల్డింగ్ మార్కెట్, సింగిరేడ్డి, నిజామాబాద్. ఫోన్ : 0863-2355245

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి)

రూలు 8(1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం
సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్‌మెంట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం ఆంధ్రాబ్యాంక్, చంద్రమౌళినగర్ బ్రాంచ్, గుంటూరు యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సదరు చట్టంలోని సెక్షన్ 13(2)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీత : 1) మెస్సర్స్ సాయివెంకట శ్రీనివాస అగ్రో ఇండస్ట్రీస్ యజిలేజిలి,** ఫార్మ్. నెం. 13-8-197/బి, గ్రౌండ్ ఫ్లోర్, యామిని హైట్స్, అలీబేగ్ బస్‌స్టాండ్ ఎదురు, గుంటూరు. **2) శ్రీ కేశంచర్ల శ్రీనివాస్, యంపి : వెంకటేశ్వర్లు,** పి.నెం. 3-16-42, 2వ లైను, పట్టాభిపురం, గుంటూరు-522007, **3) శ్రీ సీలం వి.యులీ. సరోంచారాణి, యంపి : నాగాబాబు,** పి.నెం. 5-60-2-36, 45 ప్లేస్, అశోక్ నగర్, గుంటూరు-522006 గారికు బకాయి రాయ్యి **పి.03-10-2019 నాటికి రూ.1,00,10,921/- (అక్షరాల ఒక్క కోటి పది వేల తొమ్మిది వందల ఇరవైఒక్క రూపాయలు మాత్రమే)** మరియు తదుపరి **అమలుపడు వడ్డీ మరియు ఇతర ఖర్చులు** నోటీసు అందిన 60 రోజులలోగా వెల్లించవలసినదిగా **పి.03-10-2019న** దేనూంద నోటీసు జారీచేయడమైనది.

బకాయిరాయ్యి వెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదర చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదర రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **పి.22-01-2020న సాంకేతిక సాధ్యత వీలుకాకపోవడమైనది** ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజాభీష్టానికి ఇందునిమిత్తం తెలియజేయడమైనది.

సదర చట్టంలో సెక్షన్ 13 యొక్క నబే సెక్షన్ 8 ప్రకారం ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

సదర ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుగరాదని, ఎటువంటి లావాదేవీలైనా జరాయి పడిన సొమ్ము **మరియు తదుపరి తనఖాకు మరియు వడ్డీ, ఛార్జీల మరియు ఇతర ఖర్చులు ఆంధ్రాబ్యాంక్, చంద్రమౌళినగర్ బ్రాంచ్, గుంటూరు** వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా మళ్ళముగా ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజాభీష్టాన్ని పెట్టాలనియడమైనది.

స్థిరాస్తి వివరములు

తెలంగాణ రాష్ట్రము, హైదరాబాద్-500073, యూసుఫ్‌గూడ, శ్రీనగర్ కాలనీ, యమీనిహౌస్ నెం.8-3-1102/2/2013, ప్లాట్ నెం.108, విస్తాలు, 12 అంతస్తు, ఫ్లాట్ నెం.203 సంచ **మొత్తం 944 చదరగజాల విస్తీర్ణములో శ్రీ కేశంచర్ల శ్రీనివాస్, యంపి : వెంకటేశ్వర్లుకు చెందిన బిల్డింగ్ ఏరియా 1380 చదరగజాల విస్తీర్ణములో ఉమ్మడి ఏరియా మరియు కామన్ పార్కింగ్ కలుపుకొని అధిభాగపుకు భాగమైన 55 చదరగజాల విస్తీర్ణములోని భూమి గల రెసిడెన్షియల్ ఫ్లాట్‌కు** సంబంధించిన యాచదాస్తి. దీనికి హద్దులు : **తూర్పు :** శ్రీ అభిషేక్; **పడమర :** శ్రీ అభిషేక్; **ఉత్తరం:** శ్రీ అభిషేక్; **దక్షిణం :** సిట్టబుత్రాన మరియు ఫ్లాట్ నెం.202.

తేది : 22-01-2020 సం/- (రాయబార అదనపు డిప్యూటీ కలెక్టర్ & అధీకృత అధికారి
స్థలం : గుంటూరు ఆంధ్రాబ్యాంక్, చంద్రమౌళినగర్ బ్రాంచ్, గుంటూరు.

ఆంధ్రాబ్యాంక్ (భారత ప్రభుత్వరంగ సంస్థ)
గొల్లపాలెపిన్నపురం, దోర్. నెం. 2-283. గొల్లపాలెపిన్నపురం గొల్లపుర పిన్.
భీమవరం తాలూకా, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర. ఫోన్: 8816272353

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్ట్ 54 ఆఫ్ 2002లోని సెక్షన్ 13(2)కింద ప్రకటన
డిమాండ్ నోటీసు తేది. 01-01-2020

ఏరీ నుండి
సైట్ రాజా, అధీకృత అధికారి, ఆంధ్రాబ్యాంక్, యాక్ట్ 54 ఆఫ్ 2002 క్రింద,
గొల్లపాలెపిన్నపురం బ్రాంచ
దిగువ వారికి

ఋణగ్రహీత : **మెస్సర్స్. కోలాని ఫీడ్స్, ప్రొప్రయిటర్ కొండబోలి లక్ష్మణరావు,** ఫ్లాట్ నెం. 50, ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఎల్లకిలో సమ్-ఫ్లేస్ దగ్గర, పేదమరం రోస్డు మరియు మండలం, పశ్చిమగోదావరి జిల్లా, ఆం.ప్ర.
ప్రొప్రయిటర్: 1) కొండబోలి లక్ష్మణరావు, యంపి: పెంకట సరయమ్మ, గోకిలి బంగ్లా, 25 ఫ్లాట్, మెయిన్‌రోడ్, కృష్ణా జిల్లా, ఆం.ప్ర.
సహా. వరపత్రదారులు : 2) బద్దపూరి వెంకట రమణి, యంపి: వెంకటేశ్వరరావు, ఫార్మ్. నెం. 16-113/2బి, మెయిన్ రోడ్డు, ఆకిడిపు రోస్డు మరియు మండలం, పశ్చిమగోదావరి జిల్లా, ఆం.ప్ర. **3) యర్రా రామప్రిత్వీ అజయ్ కుమార్, యంపి:** వై.వి.వి. సత్యనారాయణ, ఫార్మ్ నెం. 1-30-279/1, విద్యానగర్ కాలనీ, కాచాతీగుడ, మల్కాజిగిరి, హైదరాబాద్, తెలంగాణ. **4) కొండబోలి వెంకట లక్ష్మి సత్యనారాయణ, యంపి: వీర వెంకట సరయమ్మ,** ఫార్మ్ నెం. 1-29, రామలింగం పేట్, పిఠాపురం, పశ్చిమగోదావరి జిల్లా, ఆం.ప్ర.
అయ్యా / అమ్మా,

మీరు బ్యాంకు నుండి దిగువ ఋణం దిగువ వివరించిన అప్పుల తనఖాపై పొందియున్నారు.

మీమ	రోకర్పం / ఋణం	పరిధి	సమయము	తేది.01-01-2020 నాటికి బాకాయి
1	OCCSS	4000000	2016-2020	రూ.39,92,444.25

కృష్ణా జిల్లా కంపిసాల పట్టి రిజిస్ట్రార్ పెదమరంలో మండలం, రోడ్డు గ్రామం, తాడేపల్లి. సర్వేనెం.1526/4క, ఆర్.యస్.నెం.3162ని లోని రోడ్డు 10-1/4తో, మెత్తం విస్తీర్ణం 4714.16 చ.గజ ఫ్లాంట్ 64.80